प्रेस प्रकाशनी **PRESS RELEASE**

**भारतीय रिज़र्व बैंक**
**RESERVE BANK OF INDIA**

वेबसाइट : www.rbi.org.in/hindi
Website : www.rbi.org.in
ई-मेल/email : helpdoc@rbi.org.in

**संचार विभाग**, केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई - 400 001
**Department of Communication**, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai - 400 001 फोन/Phone: 022 - 2266 0502

**తేదీ: 09/09/2024**

# మహారాష్ట్ర లోని సోలాపుర్ నగరానికి చెందిన "సమర్థ్ సహకారి బ్యాంక్ లిమిటెడ్" పై అపరాధ రుసుమును విధించిన భారతీయ రిజర్వ్ బ్యాంక్.

"పట్టణ సహకార బ్యాంకుల నియమ నిబంధనలను బహిరంగ పరచుట" మరియు " ప్రాథమిక**(పట్టణ)సహకార** బ్యాంకుల పర్యవేక్షణ చర్యాచటం"కు సంబధించి భారతీయ రిజర్వ్ బ్యాంకు జారీ చేసిన మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రవర్తించిన కారణం వల్ల **మహారాష్ట్ర లోని సోలాపుర్ నగరానికి చెందిన "సమర్థ్ సహకారి బ్యాంక్ లిమిటెడ్"** మీద భారతీయ రిజర్వ్ బ్యాంకు 12-04-2024 తేదీన విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం రు 4,50,000 (నాలుగు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) అపరాధ రుసుమును విధించింది. బ్యాంకుల నియంత్రణ చట్టం 1949 లోని 47A (i)(C), 46(4)(i) మరియు 56 విభాగాలలోని నిబంధనలకు అనుగుణంగా భారతీయ రిజర్వ్ బ్యాంకు తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకొంటూ ఈ అపరాధ రుసుమును విధించింది.

ఈ బ్యాంకు యొక్క ఆర్థిక స్థితిగతులపై 31-03-2023 తేదీన భారతీయ రిజర్వ్ బ్యాంకు చట్టబద్ధమైన విచారణ జరిపింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ రూపొందించిన మార్గ నిర్దేశకాలను సదరు బ్యాంక్ పరిమితికి మించి భద్రత లేని బయనాలను మంజూరు చేసినట్లు గుర్తించి సదరు బ్యాంక్ మీద ఎందుకు చర్య తీసుకోనకూడదో వివరించాలంటూ ఒక నోటీసు ను జారీ చేసింది.

సదరు బ్యాంకు

(i) చివరిగా మదింపు చేసిన సి.ఆర్.ఎ.ఆర్.9 శాతం కంటే తక్కువగా ఉన్నప్పటికీ వాటా పెట్టుబడులను తను సభ్యులకు వాపసు చేయడానికి అంగీకరించడం.

(ii) నామమాత్ర సభ్యులకు తమ నియంత్రణ పరిధికి మించి అధిక మొత్తంలో అప్పులను మంజూరు చేయడం.

(iii) పట్టణ సహకార బ్యాంకుల పర్యవేక్షణ జారీ చేసిన కార్యాచరణ సూచనలను అతిక్రమిస్తూ ధరావత్తుల మీద భారతీయ స్టేట్ బ్యాంకు యొక్క వడ్డీ రేట్ల కంటే వడ్డీ అధికంగా చెల్లించడం.

ఈ నోటీసుకు బ్యాంకు వారు పంపిన ప్రత్యుత్తరము, దాఖలు పరచిన అదనపు సమాచారము మరియు మౌఖిక సమర్పణల ఆధారంగా సదరు బ్యాంక్ పై అపరాధ రుసుమును విధించింది.

నియమ నిబంధనలను సరిగా పాటించని కారణంగా ఈ చర్య తీసుకోబడింది. అంతే కాని బ్యాంకు యొక్క ఖాతాదారులు జరుపుతున్న లావాదేవీలు, ఒప్పందాలపై ఈ చర్య ఎటువంటి ప్రభావము చూపదు. అపరాధ రుసుము విధించినప్పటికి భారతీయ రిజర్వ్ బ్యాంక్ సదరు బ్యాంక్ పైన మరేదైనా చర్య తీసుకొనే అధికారం కలిగి ఉంటుంది.

**(పునీత్ పాంచోలి)**
ముఖ్య నిర్వహణ అధికారి

పత్రికా విడుదల: 2024-2025/1069